మన
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# ప్రజా ప్రతినిధి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :250 శుక్రవారం జూలై 3 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు



◆స్థల సేకరణ తుది దశలో.. లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధం
◆ గోషామహల్‌లో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి 2

## ఇంటర్నెట్ ఆగితే....




●ఇంటర్నెట్ లేకుండా జీవితం ఊహించగలమా?
●ప్రపంచాన్ని గుప్పిట్లో పెట్టిన డిజిటల్ విప్లవం
●ఇంటర్నెట్ లేని జీవితం... ఊహకే అందని నిజం..!
●సౌకర్యాలతో పాటు పెరుగుతున్న సవాళ్లు

జూలై 2 (మనప్రజాప్రతినిధి): ఒకప్పుడు ఒక సమాచారం చేరవేయాలంటే రోజులు పట్టేది. ఇప్పుడు ప్రపంచంలో ఏ మూలన ఉన్న వ్యక్తితోనైనా కేవలం కొన్ని సెకన్లలోనే మాట్లాడే పరిస్థితి ఏర్పడింది. దీనికి కారణం ఇంటర్నెట్. గత మూడు దశాబ్దాల్లో ఇంటర్నెట్ మానవ జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. విద్య, వైద్యం, వ్యవసాయం, బ్యాంకింగ్, వ్యాపారం, ప్రభుత్వ సేవలు, వినోదం, రవాణా.. ఇలా ఏ రంగాన్ని చూసినా ఇంటర్నెట్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఉదయం నిద్రలేచిన దగ్గర నుంచి రాత్రి నిద్రపోయే వరకు ప్రతి ఒక్కరి జీవితంలో ఇంటర్నెట్ ఒక భాగంగా మారిపోయింది. అలాంటి పరిస్థితిలో ఒక్కరోజు ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుంచి సాధారణ ప్రజల దైనందిన జీవితాల వరకు అనేక రంగాలు స్తంభించే పరిస్థితి ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. నేటి ప్రపంచంలో ఉద్యోగాలు, వ్యాపారాలు, ప్రభుత్వ వ్యవస్థలు అన్నీ డిజిటల్ మాధ్యమాలపైనే 2

## వికసిత్ భారత్ ఉపాధి మిషన్‌కు శ్రీకారం

▫తిరుపతిలో పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
▫ గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యమన్న నాయకులు



తిరుపతి, జూలై 2 (మనప్రజాప్రతినిధి): తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ముక్కావారి పల్లెలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంయుక్తంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో 2

## ఏజెన్సీ ప్రాంతాలకు అదనంగా...
## 2 వేల ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

▫ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిరిజన ఎమ్మెల్యేల వినతి
▫ పోడు భూములకు పట్టాలు, ఐటీడీఏల బలోపేతంపై విజ్ఞప్తి



హైదరాబాద్, జూలై 2 (మనజాప్రతినిధి): ఏజెన్సీ ప్రాంతంలోని శాసనసభ నియోజకవర్గాలకు అదనంగా రెండు వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని ఆదివాసీ, గిరిజన ప్రాంతాల ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కోరారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నేతృత్వంలో గిరిజన ప్రజాప్రతినిధుల బృందం గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించింది. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లో పేద గిరిజన కుటుంబాలకు అదనంగా రెండు వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యేలు కోరారు. దూర ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ప్రత్యేక కోటా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు గృహ నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పోడు భూములకు శాశ్వత హక్కు పత్రాలు మంజూరు చేయడంతో పాటు ఇందిర గిరి జల వికాసం 2

## రాష్ట్ర అప్పులపై లెక్కలు బయటపెట్టిన జూపల్లి

○బీఆర్ఎస్ ఆరోపణలకు ఆధారాలతో సమాధానం
○ లెక్కలు తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్



హైదరాబాద్, జూలై 2 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అప్పులపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు ఆధారాలతో సమాధానం ఇచ్చానని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద మీడియాతో మాట్లాడిన ఆయన, రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించిన గణాంకాలను వెల్లడించారు. తాను వెల్లడించిన లెక్కలు తప్పని నిరూపించాలని బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో 2014 జూన్ 2 నాటికి తెలంగాణపై మొత్తం బకాయిలు రూ.90,161 కోట్లు మాత్రమే ఉన్నాయని జూపల్లి తెలిపారు. అయితే 2023 డిసెంబర్ 1 నాటికి రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయని పేర్కొన్నారు. ఎఫ్ఆర్‌బీఎం కింద తీసుకున్న రుణాలు రూ.72,658 కోట్ల నుంచి రూ.3,89,673 కోట్లకు చేరాయని చెప్పారు. అలాగే ప్రభుత్వ హామీతో ప్రత్యేక ప్రయోజన సంస్థలు తీసుకున్న, ప్రభుత్వం చెల్లించాల్సిన రుణాలు రూ.11,609 కోట్ల నుంచి రూ.1,27,208 కోట్లకు పెరిగాయని వెల్లడించారు. ఈ రెండు కలిపి ప్రభుత్వ ప్రత్యక్ష 2

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి నారా లోకేశ్



– తిరుప్పావడ సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు
– టీటీడీ అధికారులు ఘన స్వాగతం

తిరుమల, జూలై 2 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి చేరుకున్న ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ఆలయంలోకి తీసుకెళ్లారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ తిరుప్పావడ సేవలో పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు మంత్రి నారా లోకేశ్‌కు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం టీటీడీ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందించి సత్కరించారు. ఆలయ మర్యాదల ప్రకారం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి లోకేశ్ వెంట శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దర్శనంలో పాల్గొన్నారు. అలాగే షాప్ ఛైర్మన్ అనిమిని 2

మన ప్రజాప్రతినిధి



# ఇంటర్నెట్ ఆగితే... ప్రపంచం ఆగినట్టే..!

మెదటి పేజీ తరువాయి



ఆధారపడి నడుస్తున్నాయి. బ్యాంకు లావాదేవీలు, ఆన్‌లైన్ చెల్లింపులు, ఈ-వాణిజ్యం, స్టాక్ మార్కెట్, రైల్వే, విమాన టికెట్ల బుకింగ్, ప్రభుత్వ ధ్రువపత్రాలు, విద్యా ప్రవేశాలు, ఆసుపత్రుల నిర్వహణ.. ఇలా ప్రతి సేవ ఇంటర్నెట్‌తో ముడిపడి ఉంది. చిన్న వ్యాపారి నుంచి అంతర్జాతీయ సంస్థల వరకు అందరూ డిజిటల్ వ్యవస్థలనే వినియోగిస్తున్నారు. ఇంటర్నెట్ అందుబాటులో లేకపోతే కోట్లాది రూపాయల వ్యాపారాలు నిలిచిపోవడమే కాకుండా, ప్రజలకు అత్యవసర సేవలు అందించడంలో కూడా తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. అందుకే ఇంటర్నెట్ ఇప్పుడు విలాసం కాదు.. సమాజానికి అత్యవసర మౌలిక సదుపాయంగా మారింది. అయితే ఇంటర్నెట్ ఎంతటి వరమో, అంతటి బాధ్యత కూడా. డిజిటల్ ప్రపంచం విస్తరిస్తున్న కొద్దీ సైబర్ నేరాలు, నకిలీ వార్తలు, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచార చోరీ, నకిలీ పెట్టుబడి పథకాలు వంటి ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి. ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల జీవితాంతం కూడబెట్టిన పొదుపు క్షణాల్లో మోసగాళ్ల చేతుల్లోకి వెళ్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం వేగంగా వ్యాపించడం వల్ల సామాజిక ఉద్రిక్తతలు కూడా ఏర్పడుతున్నాయి. కాబట్టి ఇంటర్నెట్‌ను వినియోగించే ప్రతి వ్యక్తిలో డిజిటల్ అవగాహన, అప్రమత్తత, సమాచారాన్ని ధృవీకరించే అలవాటు పెరగడం అత్యంత అవసరం. మరోవైపు పిల్లలు, యువతలో ఇంటర్నెట్‌పై పెరుగుతున్న ఆధారపడటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆన్‌లైన్ ఆటలు, సామాజిక మాధ్యమాలు, నిరంతరంగా మొబైల్ వినియోగించడం వల్ల శారీరక శ్రమ తగ్గిపోవడం, నిద్రలేమి, మానసిక ఒత్తిడి, కుటుంబ సభ్యులతో గడిపే సమయం తగ్గిపోవడం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. అదే సమయంలో ఇంటర్నెట్ ద్వారా ప్రపంచస్థాయి విద్య, నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు, కొత్త వ్యాపారాలకు మార్గాలు కూడా అందుబాటులోకి వచ్చాయి. కాబట్టి సాంకేతికతను పూర్తిగా దూరం చేయడం కాదు, అవసరమైన మేరకు సమతుల్యంగా వినియోగించడం నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తులో కృత్రిమ మేధ, డిజిటల్ చెల్లింపులు, స్వయంచాలక వాహనాలు, స్మార్ట్ నగరాలు, దూర వైద్యం వంటి సేవలతో ఇంటర్నెట్ ప్రాధాన్యం మరింత పెరగనుంది. అందువల్ల దేశంలో వేగవంతమైన, సురక్షితమైన, అందరికీ అందుబాటులో ఉండే డిజిటల్ మౌలిక సదుపాయాల నిర్మాణంతో పాటు ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంచడం అత్యవసరం. ఇంటర్నెట్ మన జీవితాన్ని సులభతరం చేసే సాధనంగా ఉండాలి కానీ మనల్ని నియంత్రించే అలవాటుగా మారకూడదు. సాంకేతికతను తెలివిగా వినియోగిస్తూ మానవీయ విలువలను కాపాడుకోవడమే డిజిటల్ యుగంలో ప్రతి పౌరుడి బాధ్యత.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

మెదటి పేజీ తరువాయి




హైదరాబాద్, జూలై 2 (మనప్రజాప్రతినిధి): క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో చేపట్టనున్న ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి అవసరమైన భూసేకరణ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తవుతుందని వెల్లడించారు. పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను గురువారం లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు మహ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. క్యూర్ పరిధిలోని 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఒక్కో నియోజకవర్గంలో 500 నుంచి వెయ్యి ఇళ్ల వరకు నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రెండో, మూడో దశల్లో మరిన్ని ఇళ్లను మంజూరు చేసి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటిని అందజేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఒక్కో నియోజకవర్గానికి 5,500 వరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేసిన మంత్రి, పట్టణ ప్రాంతాల్లో భూముల ధరలు భారీగా ఉన్నప్పటికీ అదే ప్రాంతాల్లో పేదలకు ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు అందిస్తామని స్పష్టం చేశారు. పేదలను నగరాలకు దూరంగా తరలించి ఇళ్లు నిర్మించే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించదని, వారి జీవనాధారాలకు సమీపంలోనే గృహాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ధూల్‌పేట ప్రాంతంలో గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 125 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. మిగిలిన అర్హులైన పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసేందుకు సమీప ప్రాంతాల్లో స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి అర్హ కుటుంబానికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. పేదల గృహ నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గత పాలనలో భారీ ప్రాజెక్టుల పేరుతో నిధులు ఖర్చు చేశారని విమర్శించిన ఆయన, తమ ప్రభుత్వం మాత్రం పేదల గూడు కోసం నిధులను వినియోగిస్తోందన్నారు. గుడిసెల్లేని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేస్తామని స్పష్టం చేశారు.

# వికసిత్ భారత్ ఉపాధి మిషన్‌కు శ్రీకారం

మెదటి పేజీ తరువాయి



ఉపాధి అవకాశాలను పెంపొందించడం, పేద కుటుంబాల జీవనోపాధిని బలోపేతం చేయడం, స్వయం ఉపాధికి ప్రోత్సాహం కల్పించడమే ఈ మిషన్ ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపు తీసుకొస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు వీబీజీ రామ్‌జీ జాబ్ కార్డులను ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, ఉప ముఖ్యమంత్రి అందజేశారు. ఈ కార్డుల ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించడంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సులభంగా అందుతాయని తెలిపారు. గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం వీబీజీ రామ్‌జీ పథక సమాచార పుస్తకాన్ని, వ్యాసాల సంకలనాన్ని, మిషన్‌కు సంబంధించిన ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను ఆవిష్కరించారు. పథకానికి సంబంధించిన అన్ని వివరాలు, సేవలు, దరఖాస్తు ప్రక్రియను ప్రజలకు ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సేవల పంపిణీని మరింత సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి, వ్యవసాయ అనుబంధ రంగాలు, మహిళా సంఘాల సాధికారత, యువతకు నైపుణ్య శిక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైతేనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందుకోసం కేంద్ర ప్రభుత్వం సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ఉపాధి కల్పనతో పాటు మౌలిక వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ సేవల విస్తరణపై ప్రభుత్వం దృష్టి సారించిందని నాయకులు పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన, స్వయం సమృద్ధి గ్రామాల నిర్మాణం, యువతకు స్థిరమైన ఉపాధి కల్పనే వికసిత్ భారత్ మిషన్ లక్ష్యమని వివరించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే శ్రీధర్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణలో ఈ మిషన్ కీలక మైలురాయిగా నిలుస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర అప్పులపై లెక్కలు బయటపెట్టిన జూపల్లి

మెదటి పేజీ తరువాయి



బాధ్యతలో ఉన్న అప్పులు రూ.84,268 కోట్ల నుంచి రూ.5,16,881 కోట్లకు చేరాయని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ హామీతో ప్రత్యేక ప్రయోజన సంస్థలు తీసుకుని, ఆయా సంస్థలే చెల్లించాల్సిన రుణాలు రూ.5,893 కోట్ల నుంచి రూ.95,462 కోట్లకు పెరిగాయని తెలిపారు. అదనంగా ప్రభుత్వేతర హామీలతో కార్పొరేషన్లు తీసుకున్న రుణాలు రూ.59,414 కోట్లుగా ఉన్నాయని వివరించారు. ఈ లెక్కలన్నింటిని కలిపితే రాష్ట్ర మొత్తం అప్పులు రూ.6,71,757 కోట్లకు చేరాయని జూపల్లి తెలిపారు. అప్పులతో పాటు పెండింగ్ బిల్లుల భారం కూడా భారీగానే ఉందన్నారు. ఉద్యోగుల బకాయిలు, మూలధన పనులు, సంక్షేమ పథకాల చెల్లింపులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు రూ.40,154 కోట్లుగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు, సింగరేణి విద్యుత్ బకాయిలు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు తదితర చెల్లింపులు కలిపి మరో రూ.1,09,740 కోట్ల భారం ఉందని వెల్లడించారు. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపి రాష్ట్రంపై మొత్తం రూ.8,21,651 కోట్ల ఆర్థిక భారం మిగిలిందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ లెక్కలు తప్పని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తే వాటిని ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. తన లెక్కలు తప్పని తేలితే మంత్రి పదవికి రాజీనామా చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఈ లెక్కలు తప్పని కేటీఆర్ చెప్పించాలని జూపల్లి డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందని, అందుకే అధికారిక గణాంకాల ఆధారంగానే ఈ వివరాలను వెల్లడించానని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి నారా లోకేశ్

మెదటి పేజీ తరువాయి



రవినాయుడు, తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులు ఆలయంలో జరుగుతున్న సేవలు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై మంత్రికి వివరించారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చేపడుతున్న చర్యలను ఆయన అభినందించారు. దర్శనానికి వచ్చిన భక్తులు కూడా మంత్రి లోకేశ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక పూజలు ముగిసిన అనంతరం మంత్రి నారా లోకేశ్ ఆలయం నుంచి బయలుదేరారు. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీవారి అనుగ్రహం లభించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. దర్శన కార్యక్రమం భక్తిపూర్వక వాతావరణంలో జరిగింది

# ఏజెన్సీ ప్రాంతాలకు అదనంగా... 2 వేల ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

మెదటి పేజీ తరువాయి

పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. గిరిజన రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరుల అభివృద్ధి, సాగునీటి సౌకర్యాల కల్పనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన కుటుంబాల జీవనోపాధి మెరుగుపడేలా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఐటీడీఏలను మరింత బలోపేతం చేయాలని ప్రజాప్రతినిధులు కోరారు. అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్మీడియట్ స్థాయి వరకు అప్‌గ్రేడ్ చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఉన్నారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహమ్మద్ అజారుద్దీన్ కూడా పాల్గొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్య అంశమని, గిరిజనుల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిని కోరారు. గిరిజన ప్రాంతాల్లో గృహాలు, సాగు, విద్య, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

# జూలై 20లోపు నీట్-యూజీ రీ-ఎగ్జామ్ ఫలితాలు

## - వేగంగా మూల్యాంకన ప్రక్రియ.. ఎంబీబీఎస్ ప్రవేశాలకు ఆటంకం లేదన్న ఎన్‌టీఏ

2

# జులై 20లోపు నీట్-యూజీ రీ-ఎగ్జామ్ ఫలితాలు

## - 10 వేల అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది ఫలితాలు

మొదటి పేజీ తరువాయి



న్యూఢిల్లీ, జూలై 2 (మన ప్రజా ప్రతినిధి): నీట్-యూజీ రీ-ఎగ్జామ్ ఫలితాలను జులై 20లోపు విడుదల చేయనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) వెల్లడించింది. ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసిన అనంతరం జూన్ 21న మళ్లీ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఫలితాల విడుదలకు సంబంధించిన ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని ఎన్‌టీఏ సీనియర్ అధికారులు తెలిపారు. అయితే ఫలితాల విడుదలకు సంబంధించి ఖచ్చితమైన తేదీని మాత్రం ఇంకా ప్రకటించలేదు. రీ-ఎగ్జామ్ అనంతరం జూన్ 25న ఎన్‌టీఏ ప్రొవిజనల్ ఆన్సర్ కీని విడుదల చేసింది. అభ్యర్థులు తమ అభ్యంతరాలను జూన్ 28 వరకు నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా దాదాపు 10 వేల అభ్యంతరాలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి అభ్యంతరాన్ని నిపుణుల కమిటీ విడివిడిగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనుందని తెలిపారు.ప్రతి ప్రశ్నపై అభ్యంతరం నమోదు చేయడానికి రూ.200 ఫీజు నిర్ణయించినట్లు ఎన్‌టీఏ పేర్కొంది. అభ్యర్థి చేసిన అభ్యంతరం సరైందని తేలితే చెల్లించిన ఫీజును తిరిగి చెల్లిస్తామని వెల్లడించింది. నిపుణుల పరిశీలన పూర్తైన అనంతరం తుది ఆన్సర్ కీని విడుదల చేసి, దాని ఆధారంగానే ఫలితాలను ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. ఫలితాలు వెలువడిన వెంటనే మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) దేశవ్యాప్తంగా 15 శాతం ఆల్ ఇండియా కోటా సీట్లతో పాటు ఎయిమ్స్, జిప్‌మర్, కేంద్ర విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ విశ్వవిద్యాలయాల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేయనుంది. అనంతరం ఆయా రాష్ట్రాలు తమ పరిధిలోని 85 శాతం రాష్ట్ర కోటా సీట్లకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించనున్నాయి.ఎంబీబీఎస్ ప్రవేశ ప్రక్రియలో ఎలాంటి జాప్యం ఉండదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. కౌన్సెలింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా తొలి సంవత్సరం ఎంబీబీఎస్ తరగతులను నిర్ణీత సమయంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని సూచించారు. నీట్-యూజీ రీ-ఎగ్జామ్‌కు హాజరైన విద్యార్థులు ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తుది ఆన్సర్ కీ, ఫలితాల విడుదల అనంతరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో వైద్య విద్యలో చేరాలనుకునే వేలాది మంది అభ్యర్థులకు ఈ ఫలితాలు కీలకంగా మారనున్నాయి.

# మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ తండ్రి హేమ్లా నాయక్ మృతి



మనప్రజాప్రతినిధి//నర్మెట్ట,జనగామ: జనగామ నియోజకవర్గం.నర్మెట్ట మండలం మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ తండ్రి తేజావత్ హేమ్లా నాయక్,మృతి పట్ల జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజే శ్వర్ రెడ్డి,తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.గురువారం హేమ్లా నాయక్,నివాసానికి ఎమ్మెల్యే చేరుకొని వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో పాటు మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ ను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు.అంతటితో తన బాధ్యత ముగిసిందని భావించకుండా అంతిమ యాత్ర లో చివరి వరకు కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే కలిసి నడిచారు.హేమ్లా నాయక్ పాడెను స్వయంగా భుజాన మోసి తన ఆత్మీయ తను చాటిచెప్పారు. పదవితో కాదు...బంధంతో ప్రజల మధ్య నిలిచే నాయకుడే నిజమైన ప్రజానేత అనే విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మరోసారి తన ఆచరణతో నిరూపించారు.అనంతరం హేమ్లా నాయక్,పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే ప్రార్థించారు.

# యూరియా పంపిణి లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు కలెక్టర్ కే.హైమావతి



మనప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. సిద్దిపేట జిల్లాలో యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై పైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.హైమావతి హెచ్చరించారు.ఇటీవల చేర్యాల మండలంలో శ్రీసాయి శివ ఫెర్టిలైజర్ సేల్స్ షాప్ లో యూరియా సరఫరా లో కొంత అక్రమాలు జరిగినట్టు మా దృష్టికి రావడం జరిగిందని వెంటనే జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా ఎంక్వయిరీ చేసినప్పుడు ప్రాథమిక ఎంక్వయిరీ రిపోర్టులో శ్రీ సాయి శివ ఫెర్టిలైజర్ సేల్స్ షాప్ అతను సందీప్ రెడ్డి,ఈ పాస్ మిషన్ ద్వారా హోల్సేల్ డీలర్స్ నుంచి 6429 బ్యాగుల యూరియాని తీసుకొని దానిని కన్ఫర్మేషన్ చేయకుండా అక్రమంగా ఇతనే రైతుల పేర్లను రైతుల ఆధార్ కార్డు ఆధారంగా తీసుకొని సేల్ చేసినట్టు చూపించి అక్రమాలకు పాల్పడినట్టు తెలిసిందని అన్నారు.ఈ విధంగా యూరియాను మిస్ యు చేశారు కాబట్టి ఇతనిపై వెంటనే ఎంక్వయిరీ చేసి పోలీస్ కేసు నమోదు చేయడంతో వెంటనే అతన్ని పోలీసులు అరెస్టు చేశారన్నారు.అలాగే అతని లైసెన్సును కూడా వ్యవసాయ శాఖ రద్దు చేసిందని తెలిపారు.సిద్దిపేట అర్బన్ మండలంలోని శ్రీఆంజనేయ ఫర్టిలైజర్స్,శ్రీగణేష్ ట్రేడర్స్,హోల్ సేల్ డీలర్ల నుండి ఇతనికి యూరియా బ్యాగులను సప్లై చేయడం జరిగిందని,ప్రాథమిక విచారణలో వీరు సప్లై చేసిన యూరియా మిస్ యూస్ అయింది.కాబట్టి మీరు ఇందులో ఇన్వాల్వ్ అయి ఉన్నారు కాబట్టి ఈ రెండు షాపులు శ్రీ ఆంజనేయ ఫెర్టిలైజర్స్ మరియు శ్రీగణేష్ ట్రేడర్స్ ల లైసెన్స్ లను వ్యవసాయ శాఖ డైరెక్టర్ రద్దు చేశారని తెలిపారు.అదేవిధంగా యూరియా డైవర్షన్ జరుగుతున్న, అక్రమాలు జరుగుతున్న చేర్యాల మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ స్వామి సరిగా పర్యవేక్షణ చేయకపోవడం మూలంగా వెంటనే అతని విధుల్లో నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ యూరియా మిస్ యూస్ సంఘటనలో ప్రమేయం ఉన్న ఇతరుల గురించి కూడా ఎంక్వయిరీ చేస్తున్నామని గుర్తించిన తర్వాత వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.యూరియా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి రైతులకు సబ్సిడీతో పంపిణీ చేసేందుకు వస్తుందని,ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారం యూరియా అక్రమ సరఫరాకు ఎవరు పాల్పడిన,యూరియా అక్రమాలకు పాల్పడిన వారి పైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి అధికారం ఉందని కాబట్టి జిల్లాలో ఎలాంటి యూరియా అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# జూపల్లి కోసం ఎదురుచూశాం.. రాలేదు కేటీఆర్



హైదరాబాద్, జూలై 2 (మనప్రజాప్రతినిధి): రాష్ట్ర అప్పుల అంశంపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ మంత్రులు వెనక్కి తగ్గారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం తెలంగాణ భవన్‌లో ప్రత్యేకంగా కుర్చీ వేసి ఎదురుచూశామని, శాలువాతో సన్మానించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ఆయన రాలేదని విమర్శించారు. ప్రభుత్వం చర్చకు ముందుకు రావాలని మరోసారి సవాల్ విసిరారు. గన్‌పార్క్ వద్ద చర్చకు రావడానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజల ముందే వాస్తవాలు చర్చించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. బహిరంగ వేదికపై చర్చ జరిగితే నిజాలు ప్రజలకు తెలుస్తాయని పేర్కొన్నారు.తాము గన్‌పార్క్‌కు వెళ్లేందుకు బయలుదేరిన సమయంలో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశాన్ని ప్రభుత్వం హరించిందన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో తాము ఎదురుచూస్తే కాంగ్రెస్ నాయకులు మాత్రం రాలేదని కేటీఆర్ అన్నారు. చర్చకు సిద్ధమని ప్రకటించిన తర్వాత వెనక్కి తగ్గడం సరైన విధానం కాదన్నారు. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ మంత్రులు సమావేశాల్లో కూర్చొని వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రయోజనం లేదని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలంటే బహిరంగ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు బీఆర్ఎస్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక అంశాలపై పారదర్శక చర్చ జరగాలని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ప్రజాస్వామ్యంలో చర్చలు, వాదోపవాదాలు సహజమని, ప్రభుత్వం వాటికి దూరంగా ఉండకూడదన్నారు. రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలియజేయడమే తమ లక్ష్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.

# హరీష్ రావు అక్రమ అరెస్ట్ నీ తీవ్రంగా ఖండించిన ఎర్ర యాదగిరి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూలై 02,: రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, గురుకుల పాఠశాలల టెండర్లలో అవినీతిని ఎండగట్టేందుకు సిద్ధమైన మాజీ మంత్రి హరీశ్‌రావును, ఇతర బీఆర్ఎస్ ముఖ్యనేతలను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని చేగుంట పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రతీక ప్రకటన విడుదల చేస్తూ,మంత్రులు విసిరిన బహిరంగ చర్చ సవాలును స్వీకరించి, ఆధారాలతో సహా గన్‌పార్క్‌కు బయలుదేరిన బిఆర్ఎస్ నేతలను మార్గమధ్యలోనే అరెస్ట్ చేయడం ప్రభుత్వం యొక్క పిరికితనానికి, అప్రజాస్వామిక ధోరణికి నిదర్శనమని ఆయన విమర్శించారు.ప్రభుత్వం ఎదుర్కొంటున్న విమర్శలకు సమాధానం చెప్పలేక, పోలీసు బలగాలను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని ప్రయత్నించడం దుర్మార్గమని అన్నారు,ప్రజా సమస్యలపై చర్చించేందుకు ముందుకు వచ్చిన ప్రజాప్రతినిధులను ముందస్తు అరెస్టులు చేయడం ద్వారా ప్రభుత్వం తన అసమర్థతను చాటుకుంటోందని ఆయన పేర్కొన్నారు. కేవలం పోలీసుల అండతో ప్రతిపక్షాలను భయపెట్టి, ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు ఫలించవని ఆయన హెచ్చరించారు. అక్రమంగా అరెస్టు చేసిన హరీశ్‌రావుతో పాటు పార్టీ నేతలను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రజా క్షేత్రంలో ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ఇలాంటి అణచివేత చర్యలు మానుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# కార్పొరేట్ కు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా..?








మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:సామాన్యులకు చలానాలు... కార్పొరేట్ కు మినహాయింపానేషనల్ మార్ట్ కు ప్రత్యేక చట్టమాఖమ్మం నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సామాన్య ప్రజలపై వెంటనే చర్యలు తీసుకునే పోలీసులు, కార్పొరేట్ షాపింగ్ మాల్స్ వద్ద మాత్రం ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. పట్టణంలోని నేషనల్ మార్ట్ వద్ద వినియోగదారుల కోసం సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల వాహనాలు రోడ్డుపైనే నిలిపివేయబడుతున్నాయి. దీంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, నేషనల్ మార్ట్ యాజమాన్యం రోడ్డుపై పార్క్ చేసిన వాహనాలను పోలీసులు తీసుకెళ్లినా మాకు సంబంధం లేదు. అనే బోర్డు ఏర్పాటు చేసి తమ బాధ్యతను తప్పించుకునే ప్రయత్నం చేస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలను ఆకర్షించి వ్యాపారం చేసే సంస్థ, వారి వాహనాల పార్కింగ్ కు కనీస సౌకర్యం కల్పించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరోవైపు నగరంలో చిన్న షాపుల వద్ద ఒక్కటి లేదా రెండు వాహనాలు నిలిపినా వెంటనే చలానాలు విధించే ట్రాఫిక్ పోలీసులు, నేషనల్ మార్ట్ ముందు రోడ్డంతా వాహనాలతో నిండిపోయినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. దీంతో "చట్టం అందరికీ సమానమా..? లేక కార్పొరేట్ సంస్థలకు వేర్వేరు నిబంధనలా..?" అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా రోడ్లపై పార్కింగ్ జరుగుతున్నా సంబంధిత అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు అడుగుతున్న ప్రశ్నలునేషనల్ మార్ట్ కు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ నిబంధనలు పరిశీలించారా వినియోగదారులకు పార్కింగ్ లేకుండా వ్యాపారం నిర్వహించేందుకు ఎలా అనుమతించారుచిన్న వ్యాపారులపై ఒకలా, కార్పొరేట్ సంస్థలపై మరోలా చట్టం అమలవుతోందా.ట్రాఫిక్ సమస్యకు బాధ్యులు ఎవరుఅధికారులు స్పందించాల్సిందే.రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, పార్కింగ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఖమ్మం ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మార్ట్ మేనేజర్ ని సంప్రదించగా రోడ్డుపై వాహనాలు నిలిపితే మాల్ కు సంబంధం లేదని, తెలిపారు.

# ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన వేచరేణి జెడ్పిహెచ్ఎస్ స్కూల్ విద్యార్థినిలు





మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.చేర్యాల మండలం,వేచరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు బూర్గు సంజన( IIIT బాసర) బస్వరాజు అంజలి( IIIT మహబూబ్ నగర్ ) ఇద్దరు విద్యార్థులు ఇటీవల జరిగిన ప్రవేశప్రక్రియలో ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు.విద్యార్థుల కృషి,పట్టుదల ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం,తల్లిదండ్రుల వల్లే మంచి ఫలితం వచ్చింది.వారి విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు చేర్యాల మండల విద్యాధికారి,బి.నరేందర్,గ్రామ సర్పంచ్,ఏ ఏ పి సి చైర్మన్,సభ్యులు మరియు వార్డు మెంబర్లు,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కేవీయన్ రెడ్డి,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,మరియు గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.వారు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాము.ఈ సందర్భంగా ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు.

## అంగన్వాడి సెంటర్ లో స్కూల్ యూనిఫామ్స్ అందజేసిన కౌన్సిలర్ ఖాజా షరీఫా బేగం



మనప్రజాప్రతినిధి//దినపత్రిక,చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం.చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో చిన్న పిల్లలకు స్కూల్ యూనిఫార్మ్లు అందజేసిన పట్టణ పన్నెండవ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కౌన్సిలర్ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లను ప్రజా ప్రభుత్వం బలోపేతం చేసి వారికి ఆరోగ్య రీత్యా అన్ని సౌకర్యాలు కల్పించడమే కాకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గుస్కా బాలమణి, మరియు ఆశా వర్కర్ కొరిగింజ లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
### కాంగ్రెస్ మండల అధ్యక్షులు పంది రాజు




మన ప్రజా ప్రతినిధి తొగుట జులై 02:తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు గ్రామ సర్పంచ్ బందారి కవిత,ఇందిరమ్మ కమిటీ సభ్యుల తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా పంది రాజు మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం న్యాయంగా ఇళ్లను మంజూరు చేస్తోందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని అన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వద్దే కిష్టయ్య, మహమ్మద్ షఫీ, కంకణాల సౌందర్య బాలకృష్ణ, కొయ్యడ రుక్మిణీ స్వామి చరణ్, సెక్రటరీ రవీందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు బండారు రమేష్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ లు బెజ్జనమైన ప్రవీణ్, మిద్దె సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బెజ్జనామైన రాములు, ఉప సర్పంచ్ లింగం, నాయకులు పాత్కుల వెంకటేశం,జంగపల్లి స్వామి,పోతరాజు రవీందర్,వద్దే నర్సింలు,కరుణాకర్ వార్డు సభ్యులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు

## పౌల్ట్రీ ఫార్మ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు



కోహీర్, జూలై 2 (మన ప్రతినిధి): కోహీర్ మండలం మణియార్పల్లి గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌల్ట్రీ ఫార్మ్‌ను స్థానిక ఎమ్మెల్యే శ్రీ కొనింటి మాణిక్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ ఫార్మ్ ప్రొప్రైటర్ పాండు నాయక్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సీనియర్ నాయకులు కలిం, యువ నాయకులు కొనింటి మిథున్ రాజ్, నాయకులు అస్లామ్, అజ్మత్, ప్రసాద్, నవీన్, నర్సింలు, సాల్మోన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలి
### జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా నార్సింగి /చేగుంట జూలై 02,: ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, అధికారులను ఆదేశించారు. గురువారం నార్సింగి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణ, రికార్డులు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధి నిర్వహణ, స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించిన ఎస్పీ, వాటి పరిష్కార ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ఎస్ఐ సృజనకు సూచించారు. కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా సమయపాలనతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షిస్తూ ట్రాఫిక్ నియంత్రణతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్పీ, ప్రధాన కూడళ్లు, వ్యాపార ప్రాంతాలు, ఇతర కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శక పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ తనిఖీలో రామాయంపేట్ సీఐ సైదా, ఎస్ఐ సృజనతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ
### తొగుట మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



మన ప్రజా ప్రతినిధి తొగుట జూలై 02:తొగుట: దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ తొగుట మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో తొగుట మండలానికి 54 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వెంకట్రావుపేట గ్రామంలో సర్పంచ్ బందారి కవిత స్వామి గౌడ్‌తో కలిసి 11మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగుట మండలంకు 54మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు జరగడం సంతోషకరమన్నారు. రెండవ విడత లో కూడా ఇళ్ల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు..ప్రజాప్రతినిధిగా ప్రభుత్వం అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధినే ధ్యేయంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పనిచేస్తున్నారని కొనియాడారు.ఇందిరమ్మ ఇళ్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, సాగునీటి సమస్యల పరిష్కారం, రైతుల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా జీడిపల్లి రాంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచోళ్ల లింగం, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిగారి శివయ్య, వార్డు సభ్యులు వద్దె లలిత, జహంగీర్, మిద్దె శ్రీనివాస్, నాయకులు పులిగారి లక్ష్మణ్, పాత్కుల స్వామి, మల్లేశం, సురేష్, కనకరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోల ముత్తమ్మ ఐదో వర్ధంతి ఘనంగా నిర్వహణ



ప్రజా ప్రతినిధి మోతే :మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన డైనమిక్ న్యూస్ రిపోర్టర్ కోల రవీందర్ గౌడ్ తల్లి కోల ముత్తమ్మ ఐదో వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోల ముత్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను త్యాగాలను స్మరించుకుంటూ అనంతరం కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కోల జానయ్య గౌడ్, అంబాల ఉమా విజయభాస్కర్, కోల రవీందర్, రాధిక, కోల కృష్ణ, లక్ష్మి, కోల సతీష్, శ్రీనిత, కోల అక్షయ్ గౌడ్, కోల అఖిల్ గౌడ్, మణికంఠ, మన్వేష్, రిషి, కోల హిరణ్య, మానసి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన కందాడి జ్యోత్స్న శివారెడ్డి



మనప్రజాప్రతినిధి ఆర్ సీ:కుత్బుల్లాపూర్ జూలై 02:తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు శ్రీమతి జ్యోత్స్న శివారెడ్డి కుత్బుల్లాపూర్ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ షాపూర్ నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా సి యు ఆర్ ఈ నిధులతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు.పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సి యు ఆర్ ఈ నిధులతో చేపడుతున్న పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్, స్కావెంజర్ నిధులు, సి యు ఆర్ ఈ నిధులు, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వంటి కార్యక్రమాలు అమలవుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమం గణనీయంగా మెరుగుపడుతున్నాయని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని తెలిపారు.

## ఐ ఎం ఏ.యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కర్రోళ్ల ప్రభాకర్ కు సన్మానం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.చేర్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కర్రోళ్ల ప్రభాకర్ ను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆలేరు పట్టణం అర్పిత నర్సింగ్ హోమ్ లో దైవ సేవకులు పి.ప్రభుదాస్, గురుబ్రహ్మ అవార్డు గ్రహీత పాకాల క్రిస్టఫర్,దళిత రత్న అవార్డు గ్రహీత కర్రోల్ల నవజీవన్,కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగినది.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఎంతోమందికి వైద్య సేవలు అందిస్తూ దాదాపు డేబై నుంచి ఎనబై గ్రామాలలోని అనారోగ్య సమస్యలు ఉన్న వారందరికీ ఆప్యాయతగా ప్రేమతో పలకరించి ఆ విధంగానే సమాజసేవలో గాని ఆధ్యాత్మిక సేవలో గానీ చాలా ఉత్సాహంతో అనేకమంది యొక్క హృదయాల్లో వీరు నిండి పోయారు.ముందున్న కాలంలో ఇంకా ఎక్కువగా సేవలు చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు.

# భయంకరంగా మారిన రాజనెల్లికోహీర్ ప్రధాన రహదారి



జులై 2 కోహీర్ (మన ప్రతి నిధి ):కోహీర్ మండలంలోని రాజనెల్లి గ్రామం నుంచి కోహీర్ పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. రోడ్డంతా కంకరలు పైకి రావడంతో పాటు భారీ గుంతలు ఏర్పడి, వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ రహదారిపై ప్రతిరోజు రాజనెల్లి, పరిసర గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే రోడ్డు అధ్వాన్నంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో మరియు వర్షాకాలంలో ఈ రహదారిపై ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత కొంతకాలంగా రహదారి మరమ్మతులు చేపట్టకపోవడంతో పరిస్థితి రోజురోజుకూ మరింత దారుణంగా మారుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి, శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

# సిరిసిల్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా సూర దేవరాజ్ నియామకం



మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల, జూలై ,02:సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా సూర దేవరాజ్ నియమితు లయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ సంప్రదింపులతో, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల్/టౌన్ ప్రెసిడెంట్ల నియామకాల్లో భాగంగా ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.తన నియామకంపై సూర దేవరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించి, తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సిరిసిల్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, శ్రేణులకు మరియు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తానని, పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని సూర దేవరాజ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఇతర పంటల కంటే రైతులకు పామాయిలు పంట ఆదాయం ఎక్కువ చిన్న, సన్నకారు రైతులకు అన్ని విధాలా అండగా ప్రభుత్వం ఏన్కూర్ మండలంలో అయిల్ పామ్ తోటలను సందర్శించి, సాగు ప్రక్రియ విధానం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం, ఏన్కూర్వ్యవసాయంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు అధిక ఆదాయం అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, ఆయిల్‌పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకమైన పంటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.గురువారం ఏన్కూర్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ గార్లఒడ్డు గ్రామానికి చెందిన రైతు కాటా హరినాథ్‌బాబు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలో తిరుగుతూ ఆయిల్‌పామ్ మొక్కల పెరుగుదల, బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్), అంతర పంటల సాగు, మొక్కల సంరక్షణ, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతుతో మాట్లాడిన కలెక్టర్ పంట సాగు విధానం, పెట్టుబడి వ్యయం, ప్రభుత్వ సబ్సిడీలు, దిగుబడి, మార్కెటింగ్, రైతులకు లభిస్తున్న ధరలు, అంతర పంటల ద్వారా వస్తున్న అదనపు ఆదాయం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతుల అనుభవాలు ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ఆయిల్‌పామ్ పంటకు ప్రారంభ దశలో ప్రభుత్వం మొక్కలు, డ్రిప్ సబ్సిడీ రూపంలో సహకారం అందిస్తోందని, పంట దిగుబడి వచ్చిన తర్వాత రైతులకు స్థిరమైన, దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఇతర సంప్రదాయ పంటలతో పోలిస్తే సాగు ఖర్చులు తక్కువగా ఉండటంతో పాటు లాభాలు అధికంగా ఉంటాయని చెప్పారు.ఆయిల్‌పామ్ పంటపై ఆకాల వర్షాలు, రాళ్ల వానలు, చీడపీడల ప్రభావం తక్కువగా ఉంటుందని, కోతులు, అడవి పందుల వంటి జంతువుల వల్ల కూడా పెద్దగా నష్టం ఉండదని వివరించారు. మందుల వినియోగం, నిర్వహణ వ్యయం కూడా ఇతర పంటలతో పోలిస్తే తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. మూడు సంవత్సరాల క్రితం ఆయిల్‌పామ్ సాగు ప్రారంభించిన రైతులకు ప్రస్తుతం దిగుబడి ప్రారంభమైందని, వారి విజయాన్ని చూసి ఇతర రైతులు కూడా ఈ పంట సాగు వైపు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.వరి, పత్తి, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేపడితే రైతులకు స్థిరమైన ఆదాయ వనరు ఏర్పడుతుందని తెలిపారు. నాల్గవ సంవత్సరం నుంచి ప్రతి ఎకరాకు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు. తొలి నాలుగేళ్లలో అంతర పంటలు సాగు చేసుకుని అదనపు ఆదాయం కూడా పొందవచ్చని సూచించారు.తెలంగాణ రాష్ట్రం ఆయిల్‌పామ్ సాగు విస్తరణ లో దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన మొక్కలను తక్కువ ధరకు అందజేస్తోందని తెలిపారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటిస్తూ ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని రైతులకు సూచించారు.ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు.జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందని, కొణిజెర్ల మండలంలో ఏర్పాటు చేసిన కొత్త ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీతో రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడ్డాయని తెలిపారు.ప్రస్తుతం టన్ను ధర సుమారు రూ.23 వేల వరకు ఉండటంతో రైతులకు మంచి ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులు ఆయిల్‌పామ్ సాగు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మొక్కలు నాటడం, డ్రిప్ ఏర్పాటు, సాంకేతిక సూచనలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అన్ని అంశాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖల ద్వారా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గీత పనివారల సంఘం నాయకుడి మృతి సంతాపం తెలిపిన బీసీ నేతలు



నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక) సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో గీత పనివారల సంఘం సభ్యులు మెలుసు సోమయ్య అనారోగ్యంతో మృతి చెందగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిధూళిపాళ ధనుంజయ నాయుడు జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ ఆయన మృతదేహం పై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.... గీసే వాడిదే చెట్టు అని చెట్టు పైన గీత కార్మికుడికి హక్కు ఉండాలని ప్రభావతవశాత్తు మరణించినా..... గాయపడినా ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ సాగిన మహోత్తర పోరాటంలో నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు బొమ్మగాని ధర్మభిక్షం అనుచరుడిగా ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాల్లో పని చేశాడని ఆయన గుర్తు చేశారు. ఇటీవల కాలంలో కూడా గీత వృత్తిదారుల హక్కుల సాధన కోసం ముఖ్యంగా 45 సంవత్సరాలు నిండిన గీత పనివారలకు 5000 పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ నిర్వహిస్తున్న లిక్కర్ షాపుల్లో గౌడ కులస్తులకు రిజర్వేషన్ తో పాటు ఎలాంటి డిపాజిట్ లేకుండా షాపులు కేటాయించాలని జరుగుతున్న ఉద్యమాల్లో కూడా పాలు పంచుకున్నాడని పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేశాలను తక్షణమే పరిష్కరించాలని కల్లును నీరా గా మార్చే పరిశ్రమను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలని అన్నారు సంతాపం తెలిపిన వారిలో ఎం జనార్ధర్ గౌడ్ పొన్నం సోమయ్య గౌడ్ చిలక రాజు దుర్గాప్రసాద్, రమేష్ ఉన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి....



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మధ్యాహ్న భోజనంలో నాణ్యత, పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి కొణిజెర్ల మండలం పల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మద్యాహ్న బోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం, కొణిజర్ల ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.గురువారం వైరా నియోజికవర్గ పర్యటనలో భాగంగా కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రత, తరగతి గదులు, మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, వంటగది నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ దివాకర టిఎస్ మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలకు వడ్డిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు.భోజనం రుచిగా ఉందా, మెనూ ప్రకారం గుడ్డు, వెజిటబుల్ బిర్యానీ, పప్పు, సాంబారు అందిస్తున్నారా, ఆహారం పరిశుభ్రంగా తయారవుతోందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో కీలకమని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వినియోగించాలని, ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేసి తాజా కూరగాయలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులతో నిరంతరం సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం, మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొణిజెర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమీషనర్ రామచందర్ రావు, ఎంఈవో చావా శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదిగలకు మరోసారి అన్యాయం



మనప్రజాప్రతినిధి//ఆర్ సీ:కుత్బుల్లాపూర్, జూలై 2: తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ మాదిగలకు మరోసారి అన్యాయం చేసిందని మహా ఎమ్మార్పీఎస్ నాయకుడు ముత్యపాగ శ్రీశైలం మాదిగ ఆరోపించారు. మాదిగలకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆచరణలో మాత్రం పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.ఇటీవల ప్రకటించిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకాల్లో ఒక్క మాదిగకు కూడా అవకాశం కల్పించకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని తెలిపారు. ఇతర వర్గాలకు ప్రాధాన్యం కల్పించిన ప్రభుత్వం, ఆదిజాంభవంతుని వారసులైన మాదిగలను పూర్తిగా విస్మరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సి ఎమ్ సీ) కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుల నియామకాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24 డివిజన్లలో ఒక్క మాదిగకు కూడా అవకాశం కల్పించకపోవడం కాంగ్రెస్ పార్టీ వివక్షతకు నిదర్శనమని శ్రీశైలం మాదిగ విమర్శించారు. మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.ఎస్సీ వర్గీకరణ అమలులో తామే ముందుంటామని ప్రకటించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు, ప్రభుత్వ చర్యలకు ఏమాత్రం పొంతన కనిపించడం లేదని ఆయన విమర్శించారు. మాదిగల పట్ల వరుసగా జరుగుతున్న ఈ నిర్లక్ష్యాన్ని తమ సమాజం తీవ్రంగా పరిగణిస్తోందని పేర్కొన్నారు.ఇలాంటి పరిస్థితి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా మాదిగలు ఐక్యంగా ముందుకు వచ్చి రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా తగిన గుణపాఠం చెబుతామని ముత్యపాగ శ్రీశైలం మాదిగ హెచ్చరించారు. మాదిగలకు అన్ని స్థాయిల్లో సముచిత రాజకీయ, సామాజిక ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించండి ఎంపీ ను కలిసిన తండా వాసులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూలై 2: చేగుంట మండల పరిధిలోని జైత్రంతాండా గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి గ్రామాభివృద్ధికి సహకారం అందించాలని సర్పంచ్ సుభాష్ నాయక్,తండా వాసులతో కలిసి గురువారం హైదరాబాదులో ఎంపీ రఘునందన్ కోరారు. గ్రామంలో ఉన్న అంగన్వాడి భవనం, ఎస్టీ కమ్యూనిటీ భవనం, సిసి రోడ్లు మంజూరు చేయించాలని, కోరినట్లు తెలిపారు, అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తా నని ఎంపీ హామీ ఇచ్చినట్లు సర్పంచ్ చెప్పారు